రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 344 | హైదరాబాద్ | మంగళవారం 26 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం
కావడం ఇష్టం లేకే అదానీతో బీఆర్ఎస్
హయాంలో 5 ఒప్పందాలు

అదానీకి కేసీఆర్ వంగి వంగి దండాలూ
పెట్టారు

అదానీతో ఒప్పందాలపై విచారణకు
కేటీఆర్ సిద్ధమా?

ఎప్పుడు జైలుకెళ్దామా అని కేటీఆర్
చూస్తున్నాడు

వెళితే ముఖ్యమంత్రి అవుతానని
అనుకుంటున్నాడు

ఆయనకన్నా ముందే కవిత జైలుకెళ్లింది
మరి: రేవంత్




# వంద కోట్లు వద్దు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

"ఒక సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీ వివాదాస్పదం కావడం మాకు ఇష్టం లేదు. అందుకే అదానీ సంస్థ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయవద్దని పేర్కొంటూ అదానీ సంస్థకు జయేశ్ రంజన్ లేఖ రాశారు. అదానీ విషయంలో పక్క దేశాలు, రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదానికి, తెలంగాణకు ఎలాంటి సంబంధమూ లేదు. ఈ వివాదాల్లోకి అనవసరంగా మమ్మల్ని, మా ప్రభుత్వాన్ని లాగవద్దు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిబంధనల ప్రకారం నడుచుకుని టెండర్లు దక్కించుకునే.. పెట్టుబడులు పెట్టే అవకాశం ఏ సంస్థకైనా ఉంటుందని రాహుల్ గాంధీ ఇప్పటికే స్పష్టం చేశారని, అయినా.. ప్రస్తుతం నెలకొన్న వివాదాల నేపథ్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద అదానీ సంస్థ స్కిల్స్ వర్సిటీకి ఇస్తానన్న రూ.100 కోట్లను వద్దనుకున్నామని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న స్కిల్స్ వర్సిటీకి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులు ఇచ్చేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయని, అందులో భాగంగా అదానీ సంస్థ కూడా ముందుకు వచ్చిందని తెలిపారు. "ఆ వంద కోట్లు ఏదో మాకు అప్పనంగా ఇస్తున్నట్లు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారు. స్కిల్స్ వర్సిటీకి అదానీ సహా ఏ సంస్థ నుంచి కూడా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. తెలంగాణ ప్రతిష్ఠపైనా.. వ్యక్తిగతంగా నాపైనా అనవసరమైన చర్చ జరగడం నాకు, మంత్రులకు ఇష్టం లేదు. అందుకే, ఆ నిధులు తీసుకోవడానికి సిద్ధంగా లేదంటూ లేఖ రాయించాం" అని వివరించారు.

**అదానీతో బీఆర్ఎస్ సర్కారు ఒప్పందాలు**

అదానీతో విమానాల్లో ఆడంబరంగా తిరిగింది బీఆర్ఎస్ నాయకులేనని సీఎం రేవంత్ వెల్లడించారు. అదానీ సంస్థతో బీఆర్ఎస్ ప్రభుత్వమూ

- మిగతా 2వ పేజీలో

## బీజేపీలో 'మహా' జోష్..



ఇక్కడా అధికారంలోకి
వస్తామని ధీమా
వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలపై నజర్
ఆ తర్వాత అసెంబ్లీపై..
మహా ప్రభావం
ఉంటుందన్నంటున్న నేతలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

మహారాష్ట్రలో బీజేపీ విజయం తెలంగాణలో పార్టీకి బూస్టింగ్ ఇచ్చిందని చెబుతున్నారు ఆ పార్టీ అగ్రనేతలు. మహా విజయాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా కమలం శ్రేణులు ఉత్సవాలు జరుపుకున్నాయి. మహారాష్ట్రలో

- మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఫోకస్..!



తర్వలోనే మరికొంత మంది చేరిక
టీపీసీసీ అధ్యక్షుడి
ప్రకటనతో కలకలం
ఇప్పటికే కోర్టులో ఫిరాయింపుల కేసు
అయినా.. దూకుడుగా
కాంగ్రెస్ వ్యూహాలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

బీఆర్ఎస్‌ను పూర్తిస్థాయిలో దెబ్బ కొట్టేందుకు కాంగ్రెస్ వ్యూహాలకు పదును పెట్టింది. ఆ పార్టీ ఉనికి లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే

- మిగతా 2వ పేజీలో

## రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధం.. ఆర్జీవీ ఇంటికి ఒంగోలు పోలీసులు



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. అయితే ఈ కేసులో పోలీసుల విచారణకు వర్మ డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఈరోజు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు

- మిగతా 2వ పేజీలో

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు.. ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, వరంగల్)

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు



తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి

- మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్సీ కవిత యాక్టివ్..!

రోజుకో కార్యక్రమం చేపట్టేలా ప్లాన్
విడుదల తర్వాత
కొంతకాలంగా మౌనం
మళ్లీ జనంలోకి వస్తున్న
కేసీఆర్ కుమార్తె

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఎమ్మెల్సీ కవిత.. తెలంగాణ ఉద్యమంలో జాగృతి అధ్యక్షురాలిగా, పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఓ విడత ఎంపీగా, ఆ తర్వాత ఎమ్మెల్సీగా రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఆమె మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి.. విడుదల అయిన తర్వాత కొంత

- మిగతా 2వ పేజీలో

## ఉభయ సభలు బుధవారానికి వాయిదా



3

## దేశ ప్రజలే వారికి సరైన శిక్ష విధిస్తారు.. విపక్షాలపై ప్రధాని మోదీ మండిపాటు



3

## శివసేన (యూబీటీ) శాసన సభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే





## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు.. ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ కవిత యాక్టివ్..!

(మొదటి పేజీ తరువాయి)

కాలం మౌనంగా ఉన్న ఆమె ఇటీవల మళ్లీ ప్రజల్లోకి వచ్చారు. మొన్న అదానీ వ్యవహారంలో స్పందించారు. ఆ తర్వాత వాంకిడి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై స్పందించారు. ఫుడ్ పాయిజన్ కారణంగా నిమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమించేందుకు కవిత ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. జాతీయ స్థాయిలో అదానీ వ్యవహారం హాట్ హాట్ గా మారడంతో కేంద్ర సర్కార్ ను టార్గెట్ చేస్తూ కవిత ట్వీట్ చేయడం సంచలనంగా మారింది. అలాగే రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం సర్కార్ కులగణనను మొదలు పెట్టడం, బీసీ అజెండాకు బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇస్తుండటంతో ఇప్పుడు ఈ అంశంపైన కూడా ఎమ్మెల్సీ కవిత దృష్టి పెట్టారు. పూలె ఫ్రంట్ పేరుతో జాగృతి ఏర్పాటు చేసిన వేదికతోనే బీసీలకు చేరువయ్యేలా కార్యాచరణ అమలు చేసేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 29 బీఆర్ఎస్ నిర్వహిస్తున్న దీక్షా దివస్ సందర్భంగా నిజామాబాద్ లో జరిగే కార్యక్రమానికి కవిత హాజరు కానున్నారు. అదే రోజు నుంచి ఇక ప్రజాక్షేత్రంలోనే క్రియాశీలకంగా ఉంటూ పోరుబాట పట్టాలని కవిత భావిస్తున్నారు. పొలిటికల్‌గా కవిత యాక్టివ్ అవుతుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

## రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధం.. ఆర్జీవీ ఇంటికి ఒంగోలు పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం పంపారు. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు సరాసరి హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. ఆయన్ని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో రాంగోపాల్ వర్మ మెసేజ్ పెట్టాడు. విచారణకు సహకరిస్తానని, వారం రోజులు గడువు ఇవ్వాలని పోలీసులను కోరాడు. దీంతో పోలీసులు వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న (ఇవాళ) విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ సారి కూడా డుమ్మా కొట్టడంతో పోలీసులు నేరుగా వర్మ ఇంటికి వెళ్లారు.



## శ్రీశైల దేవస్థానంలో ఘనంగా కేదారగౌరీ వ్రతం

ప్రముఖ శ్రీశైల దేవస్థానంలో కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా కేదారగౌరీ వత్రాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో రెండు విడతల్లో వత్రాలు జరిగాయి. సామూహిక కేదారగౌరీ వ్రతాలకు చెంచులను సైతం దేవస్థానం ప్రత్యేకంగా ఆహ్వానించింది. స్థానిక చెంచులతో పాటు నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, ప్రకాశం జిల్లాలోని దోర్నాల, చింతల, మర్రిపాలెం, చిలకచెర్లగూడెం, బండంబావి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచులు హాజరయ్యారు. కార్యక్రమానికి చెంచులను ఎంపిక చేసే బాధ్యతను శ్రీశైలం దేవస్థానం స్థానిక గిరిజనాభివృద్ధి సంస్థకు అప్పగించింది. వ్రతాలకు హాజరైన భక్తులందరికీ పూజాద్రవ్యాలను దేవస్థానం సమకూర్చింది. వ్రత కార్యక్రమంలో పాల్గొనే భక్తుల కోసం వేర్వేరుగా కలశాలను ప్రతిష్టించారు. మొదట కార్యక్రమం నిర్విఘ్నంగా సాగాలని మహాగణపతి పూజ నిర్వహించారు. ఆ తర్వాత వేదికపై వేంచేపు చేసిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు షోడశోపచార పూజలు చేసి.. వ్రతాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అర్చకులు వ్రతకథను భక్తులకు వివరించారు. చివరకు మంత్రపుష్పంతో వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, పూజలు, గాజులు, కంకణాలు అందజేశారు. అలాగే, దేవస్థానం ఆధ్వర్యంలో ప్రచురించిన అష్టోత్తర శతనామకదంబ పుస్తకం, ఉసిరి, బిల్వం మొక్కలు ప్రసాదంగా అందజేశారు. అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనంలో భోజన వసతి కల్పించారు.

# వంద కోట్లు వద్దు



(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలు చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఏయే ప్రాజెక్టుల్లో అదానీతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందో ఆ వివరాలను వెల్లడించారు. అదానీతో కలిసి కేసీఆర్, కేటీఆర్ దిగిన ఫొటోలనూ ప్రదర్శించారు. అదానీకి కేసీఆర్ వంగి వంగి దండాలు పెట్టారని ఆ ఫొటో చూపిస్తూ విమర్శించారు. అదానీతో అన్ని ఒప్పందాలు చేసుకుని కమిషన్లు మెక్కినవారు.. రాష్ట్ర ప్రయోజనం కోసం స్కిల్ వర్సిటీకి వంద కోట్లు తీసుకుంటే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదానీతో చేసుకున్న పెట్టుబడుల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఒక ఒప్పందాన్ని రద్దు చేయాలంటే న్యాయపరమైన సలహాలు తీసుకోవాల్సి ఉంటుందని, ఏకపక్షంగా రద్దు చేస్తే ఆయా సంస్థలు కోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అవకాశం అందరికీ ఉంటుందని, అంతే తప్ప.. అయాచితంగా, అప్పనంగా ఎవరికీ లబ్ధి చేకూర్చడం ఉండదని అన్నారు. ఓవైపు.. రాష్ట్రానికి పెట్టుబడులు రావట్లేదని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు.. మరో వైపు, వస్తున్న పెట్టుబడులును రద్దు చేసుకోవాలని మాట్లాడుతున్నారని, పెట్టుబడుల విషయంలో ఇంతకీ వారి విధానం ఏమిటంటూ నిలదీశారు. అదానీని బ్లాక్ లిస్టులో పెట్టాలన్న బీఆర్ఎస్ నేతల డిమాండ్లపై స్పందిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే టెండర్లలో ఆయన భాగస్వామి అవుతారో లేదో తేలకుండా చర్యలు తీసుకుంటామన్న చర్చ ఎలా వస్తుందని ప్రశ్నించారు. "అదానీతో చేసుకున్న ఒప్పందాలపై విచారణకు కేటీఆర్ సిద్ధంగా ఉన్నారా? ఆయనకు అన్ని ప్రాజెక్టులు ఇచ్చిన కేసీఆర్‌పై విచారణ చేయాలా?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులకు 2023లో అధికారం, 2024 జూన్‌లో డిపాజిట్లు పోయాయని, ఇప్పుడు మెదడు కూడా పోయిందని ఎద్దేవా చేశారు.

### మేము మీలా.. పైరవీల కోసం ఢిల్లీకి పోవట్లేదు

తమ ఢిల్లీ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం ఏమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహానికి హాజరు కావడానికే తాను, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళు తున్నామన్నారు. తాను, ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీలుగా ఉన్నప్పుడు ఆయన స్పీకర్‌గా ఉన్నారని, తమను ప్రత్యకంగా ఆహ్వానించడంతో వెళుతున్నామని చెప్పారు. "కొంతమంది హర్రాస్ పాట పాడినట్లు 26వ సారి, 27వ సారి ఢిల్లీకి వెళుతున్నానంటూ నా పర్యటనకు లెక్కలు వేస్తున్నారు. నేనేమీ వాళ్లలాగా పైరవీల కోసమో.. మోదీ ముందు మోకరిల్లడానికో.. కాళ్లు పట్టుకుని కేసులు ఎత్తివేయించుకోవడానికో ఢిల్లీకి వెళ్లట్లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి అయినా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులు సాధించుకునే ప్రయత్నంలో భాగంగా వెళుతున్నాం. గత పదేళ్లుగా కేంద్రాన్ని ప్రశ్నించాల్సిన వాళ్లు.. వారితో అంటకాగడంతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది" అని విమర్శించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇవ్వాల్సిన అనుమతులకు సంబంధించి పార్లమెంటులో ప్రస్తావించడంపై తెలంగాణ ఎంపీలతో మంగళవారం సమావేశమై చర్చిస్తామన్నారు. ఇందుకు కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మెట్రో రైలు, సాగునీటి కేటాయింపులు తదితర అంశాలు కేంద్రం వద్ద దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను కలిసే ప్రయత్నం చేస్తామని చెప్పారు. "రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఏమీ బీజేపీ ఖజానా నుంచి రావట్లేదు. కేంద్ర ప్రభుత్వ ఖజానా నుంచే వస్తున్నాయి. అవి రాష్ట్రాల హక్కు. ఫామ్ హౌస్‌లో పడుకుంటే ప్రయోజనం ఉండదు. రాజకీయ పక్షపాతం చూపకుండా వెళ్లి కలిసినప్పుడే నిధులు రాబట్టుకోగలం. ఇందు కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళతాం" అని స్పష్టం చేశారు. తాను ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారీ మీడియాలో మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వస్తోందని, తన పర్యటనకు దానికి సంబంధం లేదన్నారు.

## ఉప ఎన్నికల్లో ఓడించింది మోదీనే!

నాందేడ్, వయనాడ్ లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే.. ఆ రెండు స్థానాలనూ కాంగ్రెస్సే గెలిచిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ రెండు సీట్లలో ప్రజలు మోదీని, కిషన్‌రెడ్డిని ఓడించి... రాహుల్ నాయకత్వాన్ని బలపరిచారని వ్యాఖ్యానించారు. వయనాడ్‌లో ప్రియాంకకు రాహుల్ గాంధీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చిందన్నారు. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న మహా యుతి మళ్లీ అధికారంలోకి వచ్చిందని, జార?ండ్‌లో అధికార కూటమి మరోసారి గెలిచిందని, బీజేపీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావట్లేదన్నారు.

# బీజేపీలో 'మహా' జోష్..

(మొదటి పేజీ తరువాయి)

విజయకేతనం ఎగురవేశాం.. తర్వాతి టార్గెట్ తెలంగాణే అని చెబుతున్నారు. వాస్తవానికి పొరుగునే ఉన్న మహారాష్ట్రలో బీజేపీ విజయం తెలంగాణలో బీజేపీకి కొంత బూస్టింగ్ ఇచ్చిందనే చెప్పక తప్పదు. మహారాష్ట్ర ఫలితాల ప్రభావం తెలంగాణపై పక్కాగా ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు నమ్మక ద్రోహానికి పాల్పడినట్లు ప్రజలు గ్రహించారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో అదే పరిస్థితి వస్తుందని చెప్పారు.

### 'మహా' వ్యూహం

వాస్తవానికి బీజేపీ ఉత్తరాది పార్టీ అనే భావన ఇక్కడి ప్రజల్లో ఉండేది. అయితే, గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో.. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కారణాలు ఏదైనా బీజేపీ తన ప్రభావాన్ని చూపిస్తూనే ఉంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు దక్కించుకుని.. తెలంగాణలో ప్రత్యామాయం తామే అని చెప్పకనే చెప్పింది. ఇక మహా ఎన్నికల్లో ఆ పార్టీ కొత్త వ్యూహంతో ముందుకు సాగింది. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక అంశాలకు పెద్దపీట వేసింది. మాదీ సంక్షేమ ఎజెండా అనే భావన కల్పించేందుకు ఉచిత హామీలూ ఇచ్చింది. చిన్న పార్టీలనూ అక్కున చేర్చుకుంది. హరియాణా, మహారాష్ట్రలోనూ ఇదే సూత్రాన్ని పాటించి విజయం సాధించింది. మొన్నటి హరియాణా ఎన్నికల్లో లాడో లక్ష్మి యోజన కింద మహిళలకు నెలకు 2100 రూపాయలు ఇస్తామని, హక్ ఘర్ గృహిణి యోజన కింద 500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామంటూ బీజేపీ ఉచిత హామీలు ఇచ్చింది. మహారాష్ట్ర ఎన్నికల ముందు లడ్కీ బెహన్ యోజన పేరుతో కూటమి సర్కారు చేపట్టిన నగదు బదిలీ పథకం కూడా ఆ పట్ల మధ్య తరగతిలో సానుకూలత తెచ్చిపెట్టింది. ఈ వ్యూహాలను తెలంగాణలోనూ అమలు పరిచే యోచనలో ఉన్నట్లు సమాచారం.

### జీహెచ్ఎంసీ నుంచి..

వచ్చే ఎన్నికల్లో పాగా వేయాలని చూస్తున్న బీజేపీ.. మరోసారి జీహెచ్ఎంసీని టార్గెట్ చేయాలని భావిస్తోంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో జీహెచ్ఎంసీ మొత్తాన్ని కైవసం చేసుకుంటే.. అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రజల్లో సానుకూల వాతావరణ నెలకొని.. గెలుపు నల్లేరుపై నడక అవుతుందని భావనలో ఉంది. ఇందు కోసం కార్యాచరణ రూపొందిస్తోంది. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేజిక్ ఫిగర్ దాటి సీట్లు సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది.

## సైకిల్‌పై పార్లమెంటుకు టీడీపీ ఎంపీ..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇవాళ (సోమవారం) సైకిల్‌పై పార్లమెంట్ కు వెళ్లారు. పసుపు రంగు సైకిల్ పై పసుపు రంగు అంగీ, తెల్ల దోవతి, తలకు తలపాగా ధరించి ఆయన పార్లమెంటుకు చేరుకున్నారు. అయితే అప్పల నాయుడు ఆ విధంగా పార్లమెంట్ వెళ్లడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం పెరిగిపోతుంది. దట్టంగా పొగమంచు కమ్ముకుని ఉదయం తొమ్మిదింటి వరకు కూడా ఏమీ కనపడని దుస్థితి నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అప్పలనాయుడు గుర్తుచేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రభుత్వానికి ఆ సందేశం చేరవేసేందుకు అప్పలనాయుడు అలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ తమ వంతుగా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఫోకస్..!

(మొదటి పేజీ తరువాయి)

పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోగా.. మరికొంత మందిని కూడా చేర్చుకుని అసెంబ్లీ బీఆర్ఎస్ ప్రస్తావన లేకుండా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌లు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాజీ సీఎం కేసీఆర్‌తోనే సన్నిహితంగా ఉండే సుమారు 15 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. దీంతో ఆ 15 మంది ఎవరు? నిజంగా వారు పార్టీని వదిలేందుకు సిద్ధంగా ఉన్నారా? ఇప్పటికే పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ కోర్టు వేదికగా పోరాడుతున్న నేపథ్యంలో వారంతా పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారా అన్న చర్చ జరుగుతోంది.

### చేరికలే లక్ష్యంగా..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ పార్టీ అనుసరించిన వ్యూహాన్నే అమలులో పెట్టింది. నాటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు వచ్చాయి. అయితే, ఈ బలాన్ని మరింత పెంచుకునేందుకు పార్లమెంట్ ఎన్నికలకు ముందే మొత్తం 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంది. రోజుకు ఒకరు చొప్పున పార్టీలో చేరుతారని అప్పట్లోనే పార్టీ పెద్దలు ప్రకటించడం.. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేసుకుంటామన్న ప్రకటన కలకలం సృష్టించింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ కోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత అంశంపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ ను సింగిల్ బెంచ్ జడ్జి ఆదేశించారు. దీన్ని సవాలు చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసిది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. దీనిపై సుప్రీంకు వెళ్తామని బీఆర్ఎస్ చెబుతోంది.




### తాజా వ్యాఖ్యల కలకలం

పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో చేరికల పర్వం ఆగిపోయింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వాల్సిన పదవులు ఇచ్చి.. వారంతా టెక్నికల్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే అంటూ గులాబీ పార్టీకి చెక్ పెట్టింది. తాజాగా టీపీసీసీ అధ్యక్షుడు తమతో సుమారు 15 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, వారంతా త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారని వ్యాఖ్యానించడంతో మళ్లీ చేరికలపై చర్చ మొదలైంది. అయితే, నిజంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారా? లేదా టీపీసీసీ అధ్యక్షుడు మైండ్ గేమ్ ఆడుతున్నారా అన్నది వేచి చూడాల్సిందే.

# దేశ ప్రజలే వారికి సరైన శిక్ష విధిస్తారు.. విపక్షాలపై ప్రధాని మోదీ మండిపాటు

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్ష ఇండియా కూటమిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలచే తిరస్కరణకు గురైన కొందరు గూండాయిజం ద్వారా పార్లమెంట్‌ను నియంత్రించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ప్రజలు వారి చర్యలన్నింటినీ లెక్కిస్తారని.. సరైన సమయంలో శిక్ష విధిస్తారని వ్యాఖ్యానించారు. 'కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారు. ప్రజలచే తిరస్కరణకు గురైన కొందరు గూండాయిజం ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు ప్రయత్నిస్తున్నారు. సొంత లబ్ధి కోసం పార్లమెంటు సమావేశాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజలు వారి చర్యలన్నింటినీ లెక్కిస్తారు. సరైన సమయంలో ప్రజలే శిక్ష విధిస్తారు. పార్లమెంట్‌లో సానుకూల చర్చలు జరగాలని కోరుకుంటున్నా' అని మోదీ వ్యాఖ్యానించారు. ఈ పార్లమెంట్ సమావేశాలు



ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవని ప్రధాని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబర్ 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నామన్నారు. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాజ్యాంగ అమలు ఉత్సవాలు ఐక్యంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అదుపులోకి తీసుకున్న అరెస్ట్ చేసిన బంగ్లా ప్రభుత్వం..!



హిందువులపై జరిగిన అకృత్యాలను నిరసించిన ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుపై బంగ్లాదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఆయనను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢాకా నుంచి చిట్టగాంగ్ వెళ్లేందుకు ఆయన సోమవారం హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగా.. అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చిన్మయ్ ప్రభుత్వం ర్యాలీలు నిర్వహిస్తూ తాత్కాలిక ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు. చిన్మయ్ ప్రభు బంగ్లాదేశ్‌లోని సనాతన్ జాగరణ్ మంచ్ ప్రతినిధిగా ఉన్నారు. అక్టోబర్ 30న బంగ్లాదేశ్‌లో జాతీయ జెండాను అవమానించినందుకు చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుతో సహా 13 మందిపై దేశద్రోహ చట్టం కింద కేసు నమోదైంది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. అక్టోబర్ 25న లాల్దిఘి ర్యాలీలో బంగ్లాదేశ్ జాతీయ జెండా కంటే ఎత్తున ఇస్కాన్‌కు చెందిన కాషాయరంగు జెండా ఎత్తులో ఎగురవేశారు. ఈ క్రమంలోనే పలువురిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. ఆగస్టులో బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆమెకు వ్యతిరేకంగా పోరాటం సాగింది. దాంతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి.. భారత్‌కు చేరుకున్నారు. షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత, మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరింది. ఆ తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు పెరిగాయి.

## ఉభయ సభలు బుధవారానికి వాయిదా



పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభ లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

## కరెంట్ బిల్లు రూ.86 లక్షలు.. షాకైన టైలర్

ఒక టైలర్‌కు ఏకంగా లక్షల్లో కరెంట్ బిల్లు వచ్చింది. రూ.86 లక్షలు వచ్చిన విద్యుత్ బిల్లు చూసి అతడు షాకయ్యాడు.ఆందోళన చెందిన అతడు వెంటనే సంబంధిత అధికారులను కలిశాడు. అయితే తప్పుడు మీటర్ రీడింగ్ వల్ల ఈ పొరపాటు జరిగినట్లు వారు గ్రహించారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. చోర్ గలి ప్రాంతానికి చెందిన అన్సారీ తన బంధువుతో కలిసి టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి సాధారణంగా రూ.2,000 లోపు కరెంట్ బిల్లు వచ్చేది. కాగా, గత నెలలో విద్యుత్ వినియోగానికి గాను ఏకంగా రూ.86 లక్షల మేర పవర్ బిల్లు వచ్చింది. ఇది చూసి అన్సారీ షాక్ అయ్యాడు. ఆందోళన చెందిన అతడు స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఆ బిల్లు చూపించాడు. మరోవైపు విద్యుత్ శాఖ సిబ్బంది అన్సారీ షాపును సందర్శించారు. అతడి కరెంట్ మీటర్‌ను చెక్ చేశారు. మీటర్ రీడింగ్ తీసుకున్న వ్యక్తి వినియోగించిన యూనిట్లకు 10 అంకెలు కలిపినట్లు తెలుసుకున్నారు.

# శివసేన (యూబీటీ) శాసన సభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే

మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.





## షిండేపై ఎమ్మెల్యేగా పోటీపడ్డ కాంగ్రెస్ రెబెల్ శివసేన గూటికి..!

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు వ్యతిరేకంగా, స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగిన కాంగ్రెస్ రెబెల్ మనోజ్ షిండే.. ఎన్నికలు అయిపోగానే శివసేన గూటికి చేరారు. ఏక్‌నాథ్ షిండే చేతిలో ఓడిపోయిన మనోజ్ షిండే ఇప్పుడు ఆయన సమక్షంలోనే శివసేన తీర్థం పుచ్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే కోప్రీ పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి షిండే వర్గం శివసేన అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఆ స్థానం నుంచి మనోజ్ షిండే కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అందుకు ఒప్పుకోలేదు. దాంతో ఆయన ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో నామినేషన్ ఉపసంహరింపజేసేందుకు ప్రయత్నించినా ఆయన అంగీకరించలేదు. దాంతో పార్టీ ఆయనను ఆరేళ్లపాటు సస్పెండ్ చేసింది. ఎన్నికల్లో ఆ నియోజకవర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే ఘన విజయం సాధించారు. అధికార మహాయుతి కూటమి మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మనోజ్ షిండే శివసేనలోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీకి తాను 40 ఏళ్లుగా సేవ చేస్తూ వస్తున్నానని, అయినా తనకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని మనోజ్ షిండే ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ ఆశిస్తే మొత్తానికి పార్టీ నుంచే బహిష్కరించారని, అందుకే తాను శివసేనలో చేరానని చెప్పారు.



## సొంత విగ్రహాన్ని ఆవిష్కరించిన బెంగాల్ గవర్నర్.. వెల్లువెత్తిన విమర్శలు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్‌పై మరో వివాదం చెలరేగింది. తన సొంత విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే రాజ్‌భవన్ కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అది వాస్తవం కాదని పేర్కొంది. బెంగాల్ గవర్నర్ పదవిని ఆనంద్ బోస్ చేపట్టి నవంబర్ 23కు మూడేళ్లయ్యింది. ఈ సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన కొందరు కళాకారులు తమ కళా రూపాలను ఆయనకు బహూకరించారు. ఈ నేపథ్యంలో శిల్పి పార్థ సాహా రూపొందించిన తన సొంత విగ్రహాన్ని కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియంలో గవర్నర్ ఆనంద్ బోస్ ఆవిష్కరించారు. కాగా, బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్ తన సొంత విగ్రహాన్ని ఆవిష్కరించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. సొంత పబ్లిసిటీ కోసం ఆయన ఆరాటపడుతున్నారని ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఎంసీ ఆరోపించింది. 'స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం ఎప్పుడూ ఇలాంటి విచిత్రమైన సంఘటన చూడలేదు. రాజ్యాంగ పదవికి నియమించిన ఒక వ్యక్తి రోమన్ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారు' అని టీఎంసీ నేత జై ప్రకాష్ మజుందార్ విమర్శించారు. మరోవైపు ఈ విమర్శలపై రాజ్‌భవన్ కార్యాలయం స్పందించింది. గవర్నర్ తన సొంత విగ్రహాన్ని ఆవిష్కరించినట్లుగా మీడియాలో వచ్చిన వార్తలు వాస్తవం కాదని తెలిపింది. చాలా మంది కళాకారులు తమ కళారూపాలను గవర్నర్‌కు సమర్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా ఒక సృజనాత్మక శిల్పి గవర్నర్ బోస్ శిల్పాన్ని రూపొందించి బహూకరించినట్లు వివరించింది. అయితే దురదృష్టవశాత్తూ తన సొంత విగ్రహాన్ని గవర్నర్ ఆవిష్కరించినట్లుగా తప్పుడు ప్రచారం జరుగుతోందని ఎక్స్‌లో పేర్కొంది.




## అండమాన్ తీరంలో ఐదు టన్నుల డ్రగ్స్ స్వాధీనం.. కోస్ట్ గార్డ్ చరిత్రలో ఇదే అత్యధికం

అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్‌ను ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి అని రక్షణ అధికారులు తెలిపారు. 'అండమాన్ తీరంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. సుమారు 5 టన్నుల డ్రగ్స్‌ను పట్టుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి' అని డిఫెన్స్ అధికారి ఒకరు తెలిపారు.

## చెంపదెబ్బలు, పిడిగుద్దులు, చిరిగిన చొక్కాలు.. దారుణంగా కొట్టుకున్న వ్యాపారులు

లక్నో: షాపు బయట వస్తువులు ఉంచడంపై కొందరు వ్యాపారుల మధ్య గొడవ జరిగింది. ఘర్షణ పెరుగడంతో ఇది హింసాత్మకంగా మారింది. ఈ నేపథ్యంలో వ్యాపారులు ఒకరినొకరు కొట్టుకున్నారు. చొక్కాలు చించుకోవడంతోపాటు చెంపదెబ్బలు, పిడిగుద్దులు కురిపించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఔరైయాలో ఈ సంఘటన జరిగింది. భోలే మందిర్ సమీపంలో ఒక షాపు బయట వస్తువులు ఉంచడంపై అనిల్ కుమార్‌ను పక్కషాపులకు చెందిన పవన్ కుమార్, సన్నీ, లక్కీ నిలదీశారు. కాగా, వారి మధ్య వాగ్వాదం ముదరడంతో ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆ వ్యాపారులు ఒకరినొకరు కొట్టుకున్నారు. చెంపదెబ్బలు, పిడిగుద్దులు కురిపించడంతోపాటు చొక్కాలు చించుకున్నారు. రోడ్డుపై దొర్లి ఫైట్ చేసుకున్నారు. స్థానికులు జోక్యం చేసుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది.

# సేవ చేయడానికే వచ్చాను ఆశీర్వదించండి..

## పట్టభద్రులకు బాసటగా నిలుస్తా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 25 )**

కరీంనగర్ విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ పట్టణంలో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు.శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.గతంలో గెలిచిన వారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి వన్నెతెస్తానని




అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 జీవో తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు.ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు. నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివిగల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యోగులు ఉపయోగించుకుని ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల బరిలో నిలుస్తున్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.



## హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 25 )**

జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏరడవెల్లి గ్రామానికి చెందిన కె హనుమంతరావు (బాయ్ సాబ్) ఇటీవల అకాల మరణం చెంది నేటికీ 9వ రోజు అయినందున రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ టి సంతోష్ కుమార్ , కరీంనగర్ సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి నగరంలోని హనుమంతరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రాజకీయపరంగా హనుమంతరావుతో వారికి ఉన్న అనుబంధాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు.



## యోగ కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ వెంకటేశ్వరరావు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

ఆయుష్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, ప్రభుత్వ యునని వైద్యశాలలకు ఒక మగ ఒక ఆడ యోగ భోధకులని నియమించారు. అందులో భాగంగా భద్రాచలం యోగ కేంద్రానికి రమాదేవి, లక్ష్మి కుమారి, సునీత, మనోజ్ కుమార్ నియామకమయ్యారు. ఈ యోగ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ డా. బి. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ వల్ల మానసిక, శారీరక రూగ్మతల నుండి ఉపశమనం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్మింగ్ మేనేజర్ డా. మహేష్ గౌడ్, ఫార్మసిస్ట్ జి. వీరయ్య, రత్నవళి, ఎం ఎన్ ఓ విజయకుమార్ పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు వడ్లకు 500 రూపాయలు బోనస్,వడ్లకు 2320 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునికి ప్రభుత్వ విప్ పరామర్శ

**ఎండపల్లి, నవంబర్ 25( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం లోని గొల్లకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం అనారోగ్యంతో, కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటికి రాగా, విషయాన్ని తెలుసుకున్న ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సత్యం స్వగృహానికి వెళ్లి, పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ద్యావ మైపాల్ రెడ్డి, భూసారపు భూమయ్య, బిసగోని శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భూసారపు రవి, గోని సురేష్, గోనె పరమేష్, బిసగోని తిరుపతి గౌడ్, బిసవోని రాజు గౌడ్,బిసగాని అంజి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అవస్థలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

ఆ గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేదు కేవలం ఆటోలు తిరిగితేనే రాకపోకలు జరుగుతాయి లేదా ద్విచక్ర వాహనంపై వెళ్లవలసిన పరిస్థితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామం ఇది దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామం.కృష్ణ సాగర్ కి కొంచెం దూరంలో ఎస్టీ కాలనీ ఉంది ఈ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉన్న సౌకర్యాలు మాత్రం లేక నానా అవస్థలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు ఉపాధ్యాయులు. ఆ గ్రామంలో 35 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకి రోజు విద్య నేర్చుకునేందుకు వస్తూ ఉంటారు విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు టీచర్లు ఉంటారు. ఒకే గదిలో పిల్లలు ఉపాధ్యాయులు సామాగ్రి వంటసామాగ్రి అన్నీ కలిపి ఉండటం ఇక్కడ పాఠశాల విశేషం.ఈ స్కూలుకి మరో రూము అవసరం ఉన్న ఎప్పటి వరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయలేదు ఒకే గదిలో సామాగ్రి తో పాటు చదువులు కూడా చెప్పే పరిస్థితి ఉపాధ్యాయులకు తప్పడం లేదు. పిల్లల కూడా తప్పని పరిస్థితుల్లో ఆ ఒక్క గదిలోని చదువును చదువుకునే పరిస్థితి ఏర్పడింది.అటవీ ప్రాంతం కావడంతో ఆ వైపుగా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయులు తమ ఇబ్బందులు పిల్లల ఇబ్బందులు ఇప్పటివరకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన దాఖలాలు లేవు.భావితరానికి మంచి భవిష్యత్తు ఇవ్వవలసిన ప్రభుత్వ అధికారులు కేవలం 35 మంది విద్యార్థులకు ఒకటే గదిలో విద్యను బోధించడం ఇబ్బందికంమైనటువంటి విషయం.ప్రభుత్వాలు మారుతున్న ఈ పాఠశాల మాత్రం మార్పులు చేర్పులు కు నోచుకోలేదు మరో గది అవసరం ఉన్న అవసరం తీరక ఒకే గదిలో విద్యార్థులు ఉపాధ్యాయులు గడపాల్సిన పరిస్థితి.ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు అధిక సంఖ్యలో వచ్చేందుకు పాఠశాల ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది కానీ ఇక్కడ ఆదిశగా అడుగులు పడలేదని తెలుస్తోంది.ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ప్రభుత్వ పాఠశాల భవిష్యత్తు మాత్రం అలాగనే ఉండటం విచిత్రం. అందులోనూ ఆ ప్రాంతం అటవీ ప్రాంతంలో ఉండటంతో అధికారులు కూడా అంతంత మాత్రమే ఆ వైపు పరిశీలన చేస్తూ ఉండటం ఇందుకు ప్రధాన కారణం.విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తేనే వారు రేపటి పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుంది మంచి భవిష్యత్తు కూడా లభించే అవకాశం ఉంటుంది.ఇకనైనా బుర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితిని గమనించి ఆ గ్రామాల్లో ఉన్నటువంటి పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని ఆ ప్రాంతవాసులు కోరుతూ ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదవ సంఘం నాయకులు..

**ఎండపల్లి, నవంబర్ 25( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిశెలపేట గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు నాగుల గట్టయ్య కూతురు, ఎండపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్ మేనకోడలు కావ్య శ్రీ( మానస)- హరీష్ ల వివాహం సోమవారం జరగగా, ఉమ్మడి వెల్గటూర్ మండల( వెల్గటూర్, ఎండపల్లి) యాదవ సంఘం నాయకులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలుక భగవాన్ యాదవ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి అల్లంల శేఖర్ యాదవ్, వెల్గటూర్ మండల అఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షుడు నక్క



లక్ష్మణ్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జక్కుల కుమార్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు రాపాక మహేందర్ యాదవ్, ఎండపల్లి మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల రాయమల్లు యాదవ్, యాదవ సంఘం నాయకులు అల్లే శ్రీనువాస్ యాదవ్, అల్లంల రాజయ్య యాదవ్, ఎలుక శంకర్ యాదవ్, కనవేని లింగయ్యయాదవ్, గాడిపెల్లి నరేష్ పాల్గొన్నారు.

## ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తారా? లేదా?

### వారితో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తారా

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 25 )**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణవ్యాప్తంగా దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు 18 ఏళ్లుగా చాలీచాలని వేతనంతో బతుకీడుస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు విద్యుత్ సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. “ఏదో ఒకరోజు పర్మినెంట్ అవుతామనే ఆశతో చావలేక బతకలేక బతుకీడుస్తున్నాం. చాలీచాలని జీతంతో ఓవర్ టైం పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవిస్తున్నాం. మానవతా ధ్రుక్పథంతో ఆలోచించి మీరైనా సీఎం ద్రుష్టికి తీసుకెళ్లి న్యాయం చేయండి”అని వేడుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అందుకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసి కొత్త ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ను విద్యుత్ సంస్థ తెరపైకి తెచ్చి ఆర్టిజన్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల డ్యూటీ, వారాంతపు సెలవు ఇవ్వకుండా అదనపు వేతనం చెల్లించకుండా ఓవర్ టైం పనిచేయిస్తూ శ్రమ దోపిడీ చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్టిజన్ల విద్యార్హతల మేరకు రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# ఆశ్రమ విద్యార్థుల సంరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే....!

### ఐటీడీఏ పీవో బి రాహుల్

### గిరిజన దర్బారులో వినతులను స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని ఎవరిని ఎప్పుడు పడితే అప్పుడు ఇండ్లకు పంపకుండా విద్య పరంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారులో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తులు పరిశీలించి అర్హులైన గిరిజనుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈరోజు వచ్చిన దరఖాస్తులలో పోడు భూములు సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, రైతుబంధు రుణాలు, పోడు భూములకు సంబంధించిన పట్టాల కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు మోటారు కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ట్రై కార్ సబ్సిడీ రుణాల కొరకు, నూతనంగా చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు కరెంట్ సౌకర్యం కొరకు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామంలో త్రి ఫేస్ కరెంటు సరఫరా కొరకు, అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన గిరిజన మహిళలు తమ పోడు భూములలో ఇండ్లు కూల్చివేయడమే కాక మా కుటుంబాలపై కేసులు పెట్టారని కేసులు రద్దుచేసి ఇండ్ల నిర్మాణానికి భూమి ఇప్పించుట కొరకు, అన్నపురెడ్డిపల్లి మండలం రాయుడు పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు నూతనంగా చేపల సొసైటీ ఏర్పాటు కొరకు, కొత్తగూడెం మండలం రామవరం గ్రామం చెందిన సబిత ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించుట కొరకు, సింగరేణి మండలం రేల కాయల పల్లి గ్రామం కు చెందిన భూక్య మోహన్ గిరివికాసం కింద బోరు, కరెంటు, మోటారు ఇప్పించుట కొరకు, సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన కృష్ణ తమ పంట పొలాలకు త్రీఫేస్ లైన్ ఇప్పించుట కొరకు, బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామానికి చెందిన ముత్తయ్య మరియు గ్రామస్తులు తమ గ్రామంలో జిపిఎస్ పాఠశాల ఏర్పాటు కొరకు, ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పనిచేయుచున్న ఏఎన్ఎంలు వేతనాలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్డిసి రవీంద్రనాథ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపిఓ పవర్ ఏ ఈ మునీర్ పాషా, డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏటిడిఓ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ,ఇతర విభాగాల నుండి విజయలక్ష్మి, బాలు, భద్రమ్మ, స్వాతి, వెంకటేశ్వర్లు, జోగారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు



## పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుంది

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఇటీవల రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు .భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ . కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు ఇటీవల రాష్ట్ర డీజిపి డా.జితేందర్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు.రివార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లను ఈ రోజు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పోలీస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో కార్తీక్ శోభ....!

### వైభవంగా శివయ్యకు రుద్రాభిషేకం....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

భద్రాచలం పట్టణ వ్యాప్తంగా భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడుతున్నాయి. కార్తీక మాసం నాలుగో సోమవారం కాటన్ తో ఇటు గోదారి నదిలో పుణ్యస్నానాలు శివాలయాలలో దీపోత్సవ కార్యక్రమాలతో భద్రగిరికి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఏ కుజమునుండే భక్తులు పవిత్ర జీవనదైన గోదావరిలో పుణ్యస్నాలను ఆచరించి నదిలో దీపాలను విడిచి అనంతరం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ఉపాయంగా ఉన్న శివాలయానికి తరలివెళ్లి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శివాలయంలో వేకుజమునుండే స్వామివారికి అభిషేకం అనంతరం భక్తుల సమక్షంలో అర్చకులు రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో పరమేశ్వరుడికి పంచామృతలతో పాటు అభిషేకం రుద్రాభిషేకం చేయటం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే నేనే పద్యంలో కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా శివాలయంలో నిర్వహించిన రుద్రాభిషేకానికి వందల సంఖ్యలో భక్తులు హాజరై అభిషేక తంతును తిలకించారు. అనంతరం భక్తులందరికీ శాస్త్ర నామ గోత్ర నామ పూజ నిర్మించిన అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తుల కోసం శివాలయ ఆవరణలో నిర్వహించే ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. మరోపక్క భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి సైతం భక్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతుంది స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించే భక్తుల సంఖ్యా కూడా గణనీయంగా పెరగడంతో స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది. రామయ్య దర్శనానికి వచ్చే భక్తులందరికీ ఇప్పటికే ఆలయ అధికారులు స్వామివారి అన్న ప్రసాద అవకాశాన్ని సైతం కల్పించారు.



## ఎం.ఆర్.పి.ఎస్ భద్రాచలం మండలం మహిళా కమిటీ ఎన్నిక.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ ,నవంబర్ 25**



ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని ఏర్పాటు. ఈ కమిటీలో అధ్యక్షులుగా గుండె సుహాసిని మాదిగ,అధికార ప్రతినిధి వల్లిపాక సునీత మాదిగ, ఉపాధ్యక్షులుగా చింతా భవాని మాదిగ, ప్రచార కార్యదర్శిగా వల్లేపాక జ్యోతి మాదిగ, కోశాధికారిగా మంద నవీన మాదిగ ప్రచార కార్యదర్శి మంద కుమారి మాదిగ, గౌరవ సలహాదారులుగా వేల్పుల సూర్య వాణి జిల్లా అధ్యక్షురాలు ఎం.ఎస్.పి పార్టీ తెల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధి, మొత్తం 10 మందితో ఒక కొత్త కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కమిటీ నిర్మాణంలో ఈ సంపల్లి కృష్ణ మాదిగ, సభ అధ్యక్షులుగా ఉండి కమిటీ ని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు బోయ జగన్నాథం మాదిగ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దెపంగి రామయ్య మాదిగ .ఎం ఆర్ పి ఎస్ జిల్లా కమిటీ కానివీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ సీనియర్ నాయకులు రావుల పల్లి ఈశ్వరయ్య మాదిగ, వొంగూరి రామ్మూర్తి మాదిగ, చింతల మోహనరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## బూర్గంపాడు మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బూర్గంపాడు మండలం సారపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు.మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ గ్రామము మొత్తం తిరిగారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనతోపాటు బూర్గంపాడు మండల ప్రజా పరిషత్ అధికారి జమల రెడ్డి, గ్రామ కార్యదర్శి మహేష్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని గాంధీనగర్ బొగ్గుసూరా ఏరియా నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం భాస్కర్ నగర్ ఎస్టి కాలనీనూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం నిర్వహించారు.మరోచోట భాస్కర్ నగర్ నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు భాస్కర్ నగర్ అట్టల ఫ్యాక్టరీ నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. పాలకేంద్రంనూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీఅనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మిత్రపక్షనాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పై అసత్య ఆరోపణాలు సరైనది కాదు

### టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య





**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 25)**

సోషల్ మీడియా ను ఉపయోగించుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పై గ్రేటర్ ప్రెస్ క్లబ్ పై తప్పుడు ఆరోపనలు చేస్తూ పోస్టులు పెడుతూ అసత్య ప్రచారం చేస్తున్న వారి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు. సోమవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం పై అవగాహన లేకుండా జర్నలిస్ట్ యూనియన్లు, గ్రేటర్ ప్రెస్ కబ్ల్ పై మీడియా అకాడమీ పై పనికట్టుకొని ఆరోపణలు చేయటమే కాకుండా యూట్యూబ్ సోషల్ మీడియా ద్వారా విష్రచారం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసిన నాయకుడు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆయనను తప్పుపట్టేలా పోస్టులు పెట్టటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.జర్నలిజం పై కనీస అవగాహన లేకుండా ఇష్టారీతిన యూట్యూబ్ పోస్టింగులు పెడుతున్న వారుఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి.ఇటివల ఓ కార్యక్రమం లో మీడియా అకాడమీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి కి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యత్వం ఇప్పించాలని వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ఫోన్ చేసి...ఫోన్ లో మాట్లాడిన కాల్ రికార్డు చేయటం, దానిని సోషల్ మీడియా లో పెట్టడం సబబేనా..? కొందరు సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నిబంధనలను అతిక్రమించి సస్పెండ్ కు గురయ్యారు. అలాంటి వారి చర్యలను ఖండించటం మాని తప్పుడు సలహాలు ఇస్తూ పెద్దలను ప్రశ్నించటం నీతిమాలిన చర్యగా,వ్యక్తగత క్రమశిక్షణ లేని ఇలాంటి వారి వల్ల వర్కింగ్ జర్నలిస్టులు సమాజంలో చులకన అవుతున్నారని,ఇప్పటికైన ఏమైన సమస్యలు ఉంటే యూనియన్ పరంగా అయితే యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.




## సిమెంట్ బెంచీల వితరణ

### తోటమళ్ళ బాలమ్మ జ్ఞాపకార్థం అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

మదర్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసారు .సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవో గన్యా నాయక్ ,భద్రాచలం కార్యాలయంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్ లకు చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ ఈ బల్లలను అందజేశారు ,అదేవిధంగా స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ , ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ,రామాలయం ,ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని పల్లెప్రకృతి వనం లలో ఏర్పాటు చేసినట్లు రంజిత్ తెలిపారు . ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తుదారులు ,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు ,పార్క్ కు వచ్చే వాకర్స్ ,ఏరియా హాస్పిటల్ కు వచ్చే రోగులు ,వారి బంధువులు కూర్చునేందుకు సౌకర్యార్థం మదర్ థెరిస్సా విద్యాసంస్థల చైర్మన్ తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసినట్లు తెలిపారు.



## ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో పెగడపల్లి విద్యార్థులు

**ఎండపల్లి / పెగడపల్లి, నవంబర్ 25( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన వైష్ణవి స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించినందున పాఠశాల విద్యార్థులను పెగడపల్లి ఎస్సై సి.హెచ్ రవికిరణ్ సోమవారం పోలీస్ స్టేషన్ లో అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికిరణ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైష్ణవి పాఠశాల విద్యార్థులు మరిన్ని పథకాలు సాధించి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బైంసా మండలంలో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 25)**

బైంసా మండలంలోని కామోల్, మాంజ్రీ, బిజ్జుర్, కుంసర్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో సి. సి. రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. సోమవారం తన నివాసంలో భైంసా మండల నాయకులకు ప్రొసీడింగ్ పత్రాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వమన్నామన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. త్వరలో మరిన్ని నిధులు మంజూరు కాన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపిపి నర్సారెడ్డి, నాయకులు సోలంకి భీమ్ రావు, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్, మాజీ ఎంపిటిసిలు ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం...!

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**

**మీడియా కమిటీని ఆహ్వానించిన బుస్సా దశరథం.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 25 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి. ఎన్. స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మీడియా కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. మీడియా కమిటీ జిల్లా చైర్మన్ గా జిల్లా రమేష్, కో చైర్మన్ గా తాటిపల్లి నరసింహస్వామి, ల తో పాటు మీడియా కమిటీ సభ్యులు తమ్మిశెట్టి రాజు, దినేష్, కూర సంతోష్, జొన్నల రాజు, శరత్, రేగూరి లక్ష్మణ్, దినేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా నమోదును పరిశీలించిన కలెక్టర్

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీని కలెక్టర్ మాను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సర్వే డేటాఎంట్రీని ఎలాంటి తప్పులు పోకుండా ఆపరేటర్లను నమోదు చేయాలని సూచించారు. అనంతరం కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలో అధిక జీపీఏ పొందాలని సూచించారు. వంటగదిలో రోజువారి భోజనన్ని పరిశీలించారు. ఎంపీడీవో కడివేలు ప్రవీణ్, ఎంఈఓ మహాతిలక్ష్మి, ఎంపీ ఓ మంజుల పాల్గొన్నారు.



# తెలంగాణలో శరవేగంగా పడిపోతున్న సిఎం రేవంత్ రెడ్డి "గ్రాఫ్"

**అబద్ధాలు ఆడటంలో రేవంత్ కు పి.హెచ్.డి... డాక్టరేట్ ఇవ్వచ్చు**

**మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ కి గట్టిగా గుణపాఠం చెప్పారు**

**ఓట్లు వేసి దేవుళ్ళని మోసం చేసిన ముఖ్యమంత్రికి ప్రజలను మోసం చేయరాదా?**

**తెలంగాణలో 6 గ్యారంటీల మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు కనిపెట్టారు**

**కూలిపోయిందన్న కాలేశ్వరమే కాంగ్రెస్ కు దీపం అయ్యింది**

**ఇప్పటికైనా కళ్లు తెరిచి 6 గ్యారంటీలో అమలు చేయండి**

**అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే దళిత బంధు అమలు చేయాలి**

**దళితులకు అండగా అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడతాను**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



సంవత్సరకాలం గడవకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాఫ్ శరవేగంగా పడిపోతున్నదని... ఆచరణ సాధ్యం కానీ పిచ్చిపిచ్చి హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక చేతులెత్తేసిందని... ఈ ప్రభుత్వం ఎంత త్వరగా వైదొలుగుతుందా అని తెలంగాణ ప్రజానీకం ఎదురుచూస్తున్నదని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిపించిన కేసీఆర్ నాయకత్వంలో తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని... తాజాగా జరిగిన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్ పూర్తిగా డీల పడిపోయిందని... కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు... ఎమ్మెల్యేలు... ఎంపీలు.. ఎమ్మెల్సీలు... ఆ పార్టీ ప్రజాప్రతినిధులు... సీనియర్ నాయకులు మహారాష్ట్ర ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యతిరేకత చూపడం ప్రారంభమైందని...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అబద్ధాలు ఆడటంలో పీహెచ్ డి తో పాటు డాక్టరేట్ ఇవ్వచ్చని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు తప్పా నిజాలు రావడంలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మహారాష్ట్రలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగానే గుణపాఠం చెప్పారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ సభలో దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అటు దేవుళ్ళను మోసం చేశారని, దేవుళ్ళ మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూని అయిపోయిందని, ఎక్కడ చూసినా అరాచకమే నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం తో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్యశ్యామలమైనయని వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై కూలిపోయిందని అపవాద వేశారని అన్నారు. కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి కి దీపం అయిందన్నారు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాళేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పరని ఆయన ప్రశ్నించారు. దీంతోపాటు మూసీ నదిలో కూడా 5 టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలింది అంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు జరిగాయని, ఇంకో మంత్రి కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు నీళ్లు అందిస్తామని ఎలా చెప్పారని అన్నారు. పైవన్నీ చూస్తే కాళేశ్వరం ప్రాజెక్టుపై కావాలనే ముఖ్యమంత్రి అపవాదులు వేశారని ప్రజలందరికీ అర్థమైందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటికి కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో 10 ఏళ్లలో ఒకకోటి 54 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని అన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్సభలోనే నీళ్ల విషయంలో కెసిఆర్ ను పొగిడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతులని అన్ని విధాల మోసం చేసిన ప్రభుత్వం వారోత్సవాలు ఎలా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలా కాలోనే ఫార్మస్ కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారని అన్నారు. 19జులై 2024 ఫార్మా సిటీ కి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారని అన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే ప్రాంతంలో గుడ్లు పెట్టని ప్రదేశమని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు పచ్చి అబద్ధమని, రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటుచేసిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారని, రెండో విడత దళిత బంధుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు కోసం హుజురాబాద్ లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలను అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టులను ఆపివేసి దళిత బంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు దళితులకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఆడ్ గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,

తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాజీ చైర్మన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ పద్ధతిలో వేములవాడ కోర్టులో ఈ సేవ కేంద్రం ప్రారంభం...!

**ప్రారంభించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి.**

**పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సిరిసిల్ల, వేములవాడ న్యాయమూర్తులు.**

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.**

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 25 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి. ఎన్. స్వామి):**



వర్చువల్ పద్ధతిలో వేములవాడ కోర్ట్ కాంప్లెక్స్లో ఆదివారం ఈ సేవా కేంద్రాన్ని సుప్రీంకోర్టు న్యాయ మూర్తి పామిడిగంటం నరసింహ ప్రారంభించారు. ఈ ప్రారంభ సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, సీనియర్ సివిల్ జడ్జి, రాధిక జైస్వాల్, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, ఏజిపి పుప్పాల భాను కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ సేవా కేంద్రం ద్వారా కేసు స్థితి గతులు, తదుపరి విచారణ తేది సంబంధిత విచారణలు స్వీకరించడం. సర్టిఫైడ్ కాపీలకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ,హర్డ్ కాపీ పటిషన్ల స్కానింగ్, ఈ-సంతకం. వీటిని సి.ఐ. ఎస్.లోకి దాఖలు చేయడం మరియు ఫైలింగ్ నంబరును జనరేట్ చేయడం వంటి వాటితో పిటిషన్ల ఈ-ఫైలింగును సులభతరం చేయడం. ఈ స్టాంప్ పేపర్ల కొనుగోలులో కక్షిదారులకు సహాయపడటం. ఆధార్ ఆధారిత డిజిటల్ సంతకాన్ని పొందుటలో సహాయపడటం, ఆండ్రాయిడ్ మరియు ఐ.పి.ఎస్. ఆధారిత చరవాణులలో ఈ -కోర్స్ అనువర్తనానికి సంబంధించిన ప్రకటనలు వెలువ రించడం మరియు వాటిని డౌన్లోడ్ చేసుకోవడంలో సహాయపడటం. ఈ-ములాఖ త్ అపాయింట్మెంటు ద్వారా జైలులో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడటం, సెలవుపైనున్న న్యాయాధికారులకు సంబంధించిన విచారణలకు సమాధానమివ్వడం, ఏదేని న్యాయస్థానము యొక్క చిరునామా స్థానానికి సంబంధించిన విచారణలకు, కాజీలిస్ట్ మరియు ఏదేని కేసు విచారణకు చేపట్ట బడినదా లేదా అనే విచారణలకు సమాధానమివ్వడం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా హైకోర్టు న్యాయ సేవాధికార సంస్థ లేదా సుప్రీం కోర్టు న్యాయ సేవాధికార సంస్థల నుండి ఉచిత న్యాయ సేవలను ఎలా పొందాలనే విషయంలో ప్రజలకు మార్గ నిర్దేశకత్వం చేయడం. ట్రాఫిక్ చలాన్లు, చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లింపులను ఆన్లైన్లో కట్టుటకు వీలు కల్పించడం. ఈ-కోర్టు సేవల ద్వారా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్న అన్ని ఇతర సేవల గురించిన సందేహాలను నివృత్తి చేయడం వంటివి సులభతరంగా తెలుసుకోవచ్చని, కక్షిదారులు న్యాయ వాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పొత్తూరి అనిల్ కుమార్ ,గుండా రవి, కిషోర్ రావు ,బొడ్డు ప్రశాంత్ కుమార్, నర్సింగ రావు, గొంటి శంకర్, గుజ్జ మనోహర్ ,జెట్టి శేఖర్ ,జంగం అంజయ్య, అనిల్ ,మహిళా న్యాయవాదులు సుజాత ,అన్నపూర్ణ పాల్గొన్నారు.

## భద్రాచలంలో విషాదం....!

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులు మృతి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో భద్రాచలంలో విషాదఛాయలు అలుము కున్నాయి. సారపాక నుండి భద్రాచలానికి అతివేగం గా ద్విచక్ర వాహనంపై పయనిస్తూ అదుపుతప్పి డివైడర్ ఢీకొని గాయాలపాలై అక్కడక్కడ ఇద్దరు యువకులు మృతి చెందగా కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన వయసులో అనంతలోకానికి చేరుకో వటంతో ఆ కుటుంబాలతోపాటు యువకుల స్నేహి తులు బంధువులు శోకసముద్రంలో మునిగారు. వివరాలకు వెళ్తే ఆదివారం అర్ధరాత్రి భద్రాచలం పట్టణానికి చెందిన గుమస్తాగా పనిచేస్తున్న రాజేష్ తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తు అదుపుతప్పి డివైడెడ్ కొని కిందపడగా ఇద్దరి తలాలకు బలంగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గం మధ్యలో మృతి చెందారు. కుటుం బానికి ఆసరాగా నిలిచే వయసులోనే ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లితండ్రులతోపాటు స్నేహితులు కుటుంబ సభ్యులు కన్నీరు విలపిస్తున్నారు. సంఘటనపై పట్టణ సిఐ కేసు నమోదు చేసి మృతదేహాలను పంచనామ నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు అతివేగమే ప్రమాదానికి కారణమైందని ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తుండగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇంకా ఎన్నాళ్లు అడవి బిడ్డలకు ఈ కష్టాలు

పాలకుల ప్రేమ మాటల్లోనే..

ప్రభుత్వాలు, పాలకులు మారిన మారని గిరిజనుల తలరాతలు

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని ఇసుక వాగు బ్రిడ్జి నిర్మాణం

కలెక్టర్ గారు మీరైనా ఈ గిరి పుత్రుల రహదారి కష్టాలను తీర్చండి సార్

సామాజిక కార్యకర్త , లాయర్ కర్నె రవి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 25**

ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు పాలకులు మారుతున్న గిరిపుత్రుల తలరాతలు మాత్రం మారడం లేదని, గిరిజన గ్రామాల ప్రజలు సరైన రహదారి సౌకర్యం లేక చెప్పుకోలేని కష్టాలతో మగ్గిపోతున్నారని, వారు కనీస అవసరాలు తీర్చుకోవడం కోసం ఓ యుద్ధమే చేయాల్సి వస్తుందని, సామాజిక కార్యకర్త , లాయర్ కర్నే రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన అశ్వాపురం మండలంలోని ఆదివాసి గ్రామాలైన ఎలకల గూడెం, గొందిగూడెం గ్రామాలను సందర్శించి గిరిజన ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రవి విలేకరులతో మాట్లాడుతూ...మండల పరిధిలోని గొందుగూడెం తుమ్మలచెరువు గ్రామ పంచాయతీలలో గల లోతు వాగు, ఇసుక వాగుల పై బ్రిడ్జిలు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో దశాబ్దాల కాలంగా ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేర్కొన్నారు. ఇసుక వాగు పైనా గత పాలకులు అతి ఉత్సాహంతో వంతెన నిర్మాణం చేపట్టారని కానీ , పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపివేశారని, ప్రస్తుతం పాలకులు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా గిరిజన ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆయన ఆరోపించారు. ఇసుక వాగు వంతెనకు ఆరు కొట్ల యాభై లక్షల రూపాయలు నిధులు విడుదలైన బ్రిడ్జి నిర్మాణాలను హడావుడిగా ప్రారంభించి ఎందుకు వదిలేశారో గిరిజన ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బ్రిడ్జి నిర్మాణాల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే సందంగా ఉందని, ఫలితంగా 16 గిరిజన గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే సకాలంలో వైద్య సేవలు పొందలేని దుస్థితి నెలకొందన్నారు. గర్భిణీలు, వృద్ధుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. గిరిజన సంక్షేమం కోసం ఎంతో ఖర్చు చేస్తున్నామని, చెప్తున్నా పాలకుల మాటలు కేవలం కాగితాలకే పరిమితం అవుతుందని, ఎద్దేవా చేశారు.కేవలం ఎన్నికల సమయంలో కనిపించే నాయకులకు గిరిజన ప్రజల కష్టాలు కన్నీళ్లు తుడిచే సమయం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇసుక వాగు లోతు వాగు బ్రిడ్జి నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, గిరిజన ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు.గొంది గూడెం ఎలు కలగూడెం మనుబోతుల గూడెం, భీమవరం, కొత్తూరు, తుమ్మలచెరువు, వెంకటాపురం తదితర గ్రామాల ప్రజల సౌకర్యం కోసం వంతెన,రహదారి నిర్మాణలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని రవి విజ్ఞప్తి చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందికి రూ.12,000/- వేల జరిమానా

### సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 12,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల సాధికారతకు ఎంతగానో తోడ్పడతాయి.....

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 25)**

మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల సాధికారతకు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని వైద్య కళాశాలలో మహిళా శక్తి క్యాంటీన్ ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్లు ఆర్థికంగా బలపడడానికి తోడ్పడతాయన్నారు. ఈ మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వైద్య విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం వైద్య విద్యార్థులు, అధ్యాప కులు, సిబ్బందితో మాట్లాడుతూ, కళాశాలలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ వినియోగిం చుకొని మహిళా సాధికారితకు చేయూతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకున్నవారు అనధికార ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు...

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 25)**



గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకున్నవారు అనధికార ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారానే గల్ఫ్ దేశాలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. కొద్దిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం కువైట్ కు వెళ్లి తన విధి నిర్వహణలో భాగంగా ఎడారిలో ఒంటెలు కాస్తూ, అనుకోకుండా సరిహద్దు దాటి సౌదీ అరేబియా దేశంలోకి అడుగుపెట్టి కష్టాల్లో చిక్కుకొని కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చిన జిల్లాకు చెందిన ముధోల్ మండలం రువ్వి గ్రామస్తుడు రాథోడ్ నామ్ దేవ్ సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో తన కుటుంబంతో కలిసి కలెక్టర్ కు, జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాందేవ్ మాట్లాడుతూ, తాను కష్టాల్లో చిక్కుకున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సహాయం చేసిన కలెక్టర్ కు కుటుంబ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ కు విన్నవించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాథోడ్ నాందేవ్ సురక్షితంగా తిరిగి రావడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. తను కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న వెంటనే ఆ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయగానే వెంటనే స్పందించి అవసరమైన సహాయ సహకారాలను అందించడం ద్వారా యుద్ధ ప్రతిపాదికన గల్ఫ్ బాధితున్ని సురక్షితంగా కాపాడి స్వదేశానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. గల్ఫ్ బాధితునికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర విదేశాంగ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికార యంత్రాంగానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ స్వదేశ్ పరికి పండ్ల, అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

## చెల్పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం..

### ప్రణవ్ సహకారంతో బిగ్ టీవీ,రెనె హాస్పటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**




ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సహకారంతో బిగ్ టీవీ,రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని,సమాజంలో మంచిని మానవీయకోణంలో చూడడం ముఖ్యమని లాభార్జన లేకుండా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చడం గొప్ప విషయమని,ఇలాంటి వైద్య శిబిరాలు హుజురాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి,నేరేళ్ల మహేందర్ గౌడ్,దేశిని కోఠి, పొనగంటి మల్లయ్య,తిప్పారపు సంపత్,పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్,లంకదాసరి లావణ్య, పుష్పలత, రాధ, అరవింద్,తరుణ్,వెంకటేష్,రాజు పాల్గొన్నారు.

## టుబిహెచ్కె లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ పాటించాలి.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 25)**



టుబిహెచ్కె లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ పాటించాలని వికలాంగుల సంఘం నిర్మల్ జిల్లా సభ్యులు కలెక్టర్ ఆఫీసులో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 వికలాంగుల చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ కల్పించబడిందని పేర్కొన్నారు. ఈ మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో వేరే నియోజకవర్గాల వాళ్లకి నిర్మల్ నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదులో పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, హరిదాస్, ఖైసర్, శేష రావు, బాబు తదితరులు ఉన్నారు.



## కట్ట మైసమ్మ దేవాలయ శంకుస్థాపన గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం పనులకు సోమవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతన ద్వారా మానసిక ప్రశాంత కలుగుతుందని తెలిపారు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200కు పైగా దేవాలయాలు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సరఫరా కొరకు కంటోన్మెంట్ జలమండలి ఏఈ స్రవంతి కి వినతిపత్రం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, రామాంజనేయ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ లకు మంచినీటి సరఫరాను మెరుగుపరచాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి మరియు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆదేశాల మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు జలమండలి ఏఈ స్రవంతి గౌతంనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గౌతమ్ నగర్ పరిధిలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రాము యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## తోటి విద్యార్థి మృతి

### కుటుంబానికి 25వేల రూపాయలు స్నేహితులు

**భీమదేవరపల్లి నవంబర్ 25( ప్రజా తిప్పు విలేఖరి )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బుజ్జి రవీందర్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ముల్కనూరు ప్రభుత్వ పాఠశాలలో 1986 87 బ్యాచ్120 మంది విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి25వేల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారుఅందజేసిన వారిలో కనుకయ్య విక్రమ్ కుమార్ ఎండి వహీద్ సంపత్ రవీందర్ చిదురాల ప్రభాకర్ తదితరులున్నారు.



## బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు...!

### మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 25 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి. ఎన్. స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొదురుపాక రౌండప్ బోర్డ్ చౌరస్తా సమీపాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ ప్రయాణికుల పక్షాన ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. బస్ కోసం ఎదురుచూసే సమయంలో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ పాల్గొన్నారు.

## రెండో రోజు ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికిన మార్కో జాన్సెన్.. ఎంతంటే..!



ఐపీఎల్ 2025 కోసం ఆదివారం మొదలైన ఆటగాళ్ల వేలం రెండో రోజైన సోమవారం కూడా కొనసాగుతోంది. ఇవాల్టి వేలంలో ఇప్పటి వరకు దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో జాన్సెన్ భారీ ధర పలికాడు. పంజాబ్ కింగ్స్ జట్టు జాన్సెన్‌ను రూ.7 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కృనాల్ పాండ్యా కూడా భారీ ధరకు అమ్ముడుపోయాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆయనను రూ.5.75 కోట్లకు దక్కించుకుంది. అదేవిధంగా భారత్‌కు చెందిన యువ ఆటగాడు నితీష్ రానాను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.4.20 కోట్లకు కొనుగోలు చేసింది. మరో ఇండియన్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.3.20 కోట్లకు దక్కించుకుంది. సామ్ కరన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రూ.2.40 కోట్లకు కొన్నది. మరో స్టార్ ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. యువ ఆటగాడు రోవ్‌మన్ పావెల్‌ను కేకేఆర్ టీమ్ రూ.1.50 కోట్లకు దక్కించుకుంది. కేన్ మామగా ప్రసిద్ధి చెందిన కేన్ విలియమ్సన్‌ను వేలంలో ఎవరూ కొనుగోలు చేయలేదు. అదేవిధంగా భారత్‌కు చెందిన అజింక్య రహానే, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షాలకు కూడా ఊహించని షాక్ తగిలింది. పది ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా వారిని కొనేందుకు ముందుకు రాలేదు. ప్రపంచంలోని అత్యుత్తమ ఫ్రాంచైజీ లీగ్ అయిన ఐపీఎల్‌లో ఆడేందుకు మొత్తం 1574 మంది క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు. తుది జాబితాలో 574 మందికి చోటు దక్కింది. చివరి నిమిషంలో ముగ్గురిని చేర్చారు. తొలిరోజు 84 మంది వేలానికి వచ్చారు. డేవిడ్ వార్నర్ అమ్ముడుపోకపోవడం తొలి రోజు వేలంలో ఆశ్చర్యకరమైన విషయంగా చెప్పుకోవచ్చు. రెండో రోజు కూడా మరిన్ని షాకింగ్ న్యూస్ వినాల్సి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

## 7 రన్స్‌కే ఆలౌట్

అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఆఫ్రికా దేశం ఐవరీ కోస్ట్.. ఏడు పరుగులకే ఆలౌట్ అయి అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ సబ్ రీజియన్ ఆఫ్రికా క్వాలిఫయర్స్‌లో భాగంగా నైజీరియాతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 7 రన్స్‌కే కుప్పకూలింది. మొదట బ్యాటింగ్ చేసిన నైజీరియా నిర్ణీత ఓవర్లలో 271/4 పరుగుల భారీ స్కోరు చేసింది.



# పెర్త్ టెస్ట్‌లో భారత్ ఘన విజయం.. టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి టీమిండియా

బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భారత్ తొలి విజయాన్ని నమోదు చేసింది. పెర్త్ టెస్ట్‌లో భారత్ 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. దాంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టీమిండియా ఆశలు సజీవంగా ఉన్నాయి. టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా మరో మూడు మ్యాచుల్లో విజయం సాధించాలి. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ అనంతరం టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. పాయింట్ల శాతం 58.33 నుంచి 61.11కి చేరింది. ఆస్ట్రేలియా 13 మ్యాచుల్లో నాలుగో ఓటమితో రెండోస్థానానికి పడిపోయింది. ఆ జట్టు ఖాతాలో ప్రస్తుతం 90 పాయింట్లు ఉన్నాయి. 15 మ్యాచుల్లో భారత్‌కు ఇది తొమ్మిదో విజయం. ప్రస్తుతం టీమిండియా ఖాతాలో 110 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాత స్థానంలో శ్రీలంక, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ జట్లు నిలిచాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా పెర్త్ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో భారత్ ఘన విజయాన్ని అందుకున్నది. టీమిండియా 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. ఆ తర్వాత బరిలోకి దిగిన ఆసిస్ 238 పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 104 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 46 పరుగుల ఆధిక్యం లభించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌ను ఆరు వికెట్ల నష్టానికి 487 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. మొత్తం కలిపి 533 పరుగుల ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకుండానే భారత జట్టు బరిలోకి దిగి.. జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో టీమిండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. 2021లో గబ్బాలో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. తాజాగా అక్కడే విజయాన్ని అందుకున్నది. ఇంతకు ముందు ఆప్టస్ స్టేడియంలో జరిగిన నాలుగు టెస్టులు ఆడియన ఆసిస్.. ఇంట్లో విజయాన్ని నమోదు చేసింది. ఐదో టెస్ట్‌లో భారత్ జట్టుపై పరాజయం పాలైంది. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ పలు చారిత్రాత్మక మ్యాచ్‌లను గెలుచుకున్నది.

## తొలి ఎత్తు లిరెన్‌దే



ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ ఓటమితో ఆరంభించాడు. సోమవారం సింగపూర్ వేదికగా మొదలైన ఈ మెగా ఈవెంట్ తొలి గేమ్‌లో డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)దే పైచేయి అయింది. గంటా 20 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో లిరెన్.. 42 ఎత్తుల్లో గుకేశ్‌ను ఓడించాడు. నల్లపావులతో బరిలోకి దిగిన అతడి ఖాతాలో ఒక పాయింట్ దక్కింది. మొత్తం 14 గేమ్‌లు ఉండే ఈ టోర్నీలో 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడు ప్రపంచ చాంపియన్‌గా నిలుస్తాడు.

## ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్ నయా రికార్డ్.. అయ్యర్లను వరించిన అదృష్టం



ఐపీఎల్ రేంజ్ ఏందో మరోసారి తెలిసొచ్చింది. ప్రపంచంలో అత్యంత ధనిక లీగ్‌గా వెలుగొందుతున్న ఐపీఎల్‌లో క్రికెటర్లపై కనక వర్షం కురిసింది. జెడ్డా(సౌదీఅరేబియా) వేదికగా జరిగిన ఐపీఎల్ మెగావేలంలో దాదాపు అందరి అంచనాలకు అనుగుణంగానే రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ జాక్‌పాట్ కొట్టారు. ఢిల్లీ నుంచి బయటకు వచ్చిన పంత్‌ను ఏకంగా 27 కోట్లతో లక్నో కైవసం చేసుకుంది. సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రికార్డుయ్యింది. ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను 26.75 కోట్లకు పంజాబ్ దక్కించుకుంది. పంత్, అయ్యర్‌కు మధ్య కేవలం 25 లక్షల తేడానే. అసలు ఎవరి ఊహాకందని విధంగా కేకేఆర్ స్టార్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 23.75కోట్లకు తిరిగి అదే జట్టు తీసుకోగా, అర్ష్‌దీప్‌సింగ్, యజువేంద్ర చాహల్ 18 కోట్లతో పంజాబ్ జట్టులోకి వచ్చారు. మహమ్మద్ షమీ..హైదరాబాద్‌కు రాగా, మియాభాయ్ సిరాజ్.. ఆర్‌సీబీ నుంచి గుజరాత్‌కు మారాడు. మొత్తంగా వేలం తొలి రోజే రికార్డులు బద్దలయ్యాయి. ఐపీఎల్ ప్రతిష్ఠ అంతకంతకూ పెరుగుతున్నది. బీసీసీఐకి కాసుల పంట పండిస్తున్న ఐపీఎల్ మరోమారు వేలం ద్వారా ప్రపంచానికి విలువేంటో చూపెట్టింది. ఆదివారం జరిగిన లీగ్ వేలం తొలి రోజే బాక్సాఫీస్ రికార్డులు బద్దలయ్యాయి. ఆక్షనీర్ మల్లికా సాగర్ నేతృత్వంలో జరిగిన వేలంలో పది ఫ్రాంచైజీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికే ఫ్రాంచైజీలు రిటైన్ ద్వారా కొంత మంది క్రికెటర్లను తీసుకోగా, మిగిలిన వారి కోసం వేలంలోకి ప్రవేశించాయి. మొదటి రోజు వేలంలో మొత్తం 84 మంది ప్లేయర్లు రాగా ఇందులో 72 మందిని వేర్వేరు జట్లు కొనుగోలు చేయగా, 12 మంది అన్‌సోల్డ్‌గా మిగిలారు. రెండో రోజు సోమవారం మిగిలిన ప్లేయర్లు వేలంలోకి రానున్నారు.




## అలా ఎందుకు అనుకుంటారో తెలీదు..

నటిగానే కాదు నిర్మాతగానూ బిజీగా ఉన్నారు తాప్సీ. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె చిత్ర పరిశ్రమలో తనకు వచ్చే అవకాశాల గురించి మాట్లాడారు. ' ఇండస్ట్రీలో లో ఉన్న అగ్ర దర్శకనిర్మాతలు నేను పెద్ద హీరోల సినిమాల్లో నటించనని అనుకుంటారు. సవాళ్లతో కూడిన పాత్రలే అంగీకరిస్తారని, మిగతా వాటికి ఓకే చెప్పనని అనుకుంటారు. అది నిజం కాదు. అగ్ర హీరోల సినిమాల కథలు నా దగ్గరకు రావని నా మేనేజర్లు కూడా ఎప్పుడూ అడుగుతుంటారు. స్టార్ హీరో సినిమాల్లో నటించాలనే ఒత్తిడి నాకేం లేదు. 'డంకీ' చేసినందుకు చాలా రిలాక్స్‌గా ఉన్నాను. అలాంటి సినిమాలే ఎక్కువ చేయాలనుకుంటున్నా. మంచి పాత్రలుంటే ఏ హీరో సినిమాలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా. 'హసీన్ దిల్‌రుబా'లో నా పాత్ర ఎంతో ఆనందాన్నిచ్చింది. నిజ జీవితంలో నేను అలాగే ధైర్యంగా, తెలివిగా ఉంటాను' అన్నారు. ప్రస్తుతం తాప్సీ 'గాంధారి' చిత్రంలో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. కిడ్నాప్ అయిన తన కూతురుని కాపాడుకునేందుకు ఓ తల్లి చ్చేస పోరాటం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు.



# ఆ కోరికను పుష్ప 2 తీర్చింది

'పుష్ప చిత్రం అంతర్జాతీయ స్థాయిలో నాకు నటుడిగా గుర్తింపును ఇచ్చింది. డిసెంబర్ 5న వస్తున్న 'పుష్ప 2: ది రూల్' చిత్రంతో దేశవ్యాప్తంగా వైల్డ్ ఫైర్ రాబోతోంది. మూడేళ్లు నా జీవితాన్ని ఈ సినిమాకు అంకితం చేశాను. హీరో అయినప్పటి నుంచి చెన్నైలో నా సినిమా కార్య క్రమం ఒక్కటైనా చేయాలనుకుంటున్నాను. ఆ కోరికను 'పుష్ప 2' తీర్చింది' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన హీరోగా సుకుమార్ దర్శకత్వం వహించిన చిత్రం 'పుష్ప 2: ది రూల్'. ఆదివారం చెన్నైలో 'వైల్డ్ ఫైర్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో అల్లు అర్జున్, శ్రీలీల నర్తించిన ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ 'రష్మిక తక్కువ సమయంలోనే నా మనసుకు దగ్గరయ్యారు. తను నన్ను చాలా బాగా ప్రోత్సహించారు. అల్లు అర్జున్ పాట కావడంతో బాగా కష్టపడ్డాను' అని చెప్పారు. రష్మిక మందన్న మాట్లాడుతూ 'పుష్ప' కు ముందు తర్వాత అనేలా నా కెరీర్ మారింది. నా జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా ఈ చిత్రం మిగిలిపోతుంది' అన్నారు.




## లక్కీ భాస్కర్.. స్ట్రీమింగ్ ఎప్పుడు.. ఎక్కడంటే..

దుల్కర్ సల్మాన్ మీనాక్షి చౌదరి జంటగా నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకుడు. సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలో విడుదల కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తాజాగా పోస్ట్ పెట్టింది. నవంబర్ 28 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా అందుబాటులో ఉందని తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020